**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 14.06.2026** **సమయం:13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లో పలు కార్యక్రమాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు.
2. హైదరాబాద్ లోని అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ విస్తృత స్థాయి సమావేశానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
3. సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

**..................................................**

**గవర్నర్**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఉదయం ర్యాలీ నిర్వహించారు. NTR మార్గ్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం లోక్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవం కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

.....హైదరాబాద్

**సమావేశం కిషన్ రెడ్డి**

హైదరాబాద్ లోని అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈరోజు జరుగుతోంది. ఈ సమావేశానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు. ఎన్. రామచంద్రరావు, రాజ్యసభ ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాబోయే రాజకీయ కార్యాచరణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లే అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు.

.....హైదరాబాద్

**భట్టి**

సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంచిర్యాలలో సింగరేణికి సంబంధించి కారుణ్య నియామకాల నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ తో కలిసి హాజరైన భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను కాపాడుకుందామని, తెలంగాణ ఆస్తిగా తీర్చిదిద్దుదామని అన్నారు.

**సౌండ్ బైట్... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..**

.....పీటీసీ - మంచిర్యాల

**ఆర్టీసీ**

వేసవి సెలవుల అనంతరం రేపటి నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా అన్ని రూట్లలో తగినన్ని స్కూల్ బస్సులను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్ని రీజియన్ లఅధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో సురక్షితంగా

గమ్యస్థానాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాలను సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు బస్సుల కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా, ఉదయం, సాయంత్రం వేళల్లో ఖచ్చితమైన సమయ పాలన పాటించాలని, అవసరమైన చోట అదనపు ట్రిప్పులు నడపాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఎండీ నాగిరెడ్డి ఆదేశించారు.

........పీఎన్

**భూకంపం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వల్ప భూకంపం సంభవించింది. ఈ తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు ప్రాంతాల్లో భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

.......పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం

**వాకిటి**

నారాయణపేట జిల్లా సింగారం వద్ద నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**<u>బైట్ - మినిస్టర్ వాకిటి శ్రీహరి</u>**

....పీటీసీ – మహబూబ్ నగర్

**జూపల్లి**

తెలంగాణ పర్యాటక రంగం గడిచిన రెండున్నరేళ్లలో గణనీయమైన పురోగతి సాధించిందని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని

ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా తెలంగాణ దేశంలో కీలక పర్యాటక గమ్యస్థానంగా ఎదుగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన పర్యాటక ప్రగతిని మంత్రి ఓ ప్రకటనలో వివరించారు.

....డెస్క్

**తుమ్మిడిహెట్టి - పాల్వాయి**

ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించాలని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు మానాలని సూచించారు. 148 అడుగుల వద్ద ప్రాజెక్టు బ్యారేజీ నిర్మించే అవకాశం ఉందని, ప్రస్తుత అవసరాలకు అది సరిపోతుందన్నారు. రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించలేదని విమర్శించారు.

**బైట్ - ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

.......పీటీసీ - ఆసిఫాబాద్

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం సూచించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, ములుగు, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి సహా 21 జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు శనివారం భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ జిల్లాల మీదుగా సోలాపూర్, కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్‌ల మీదుగా విస్తరించాయి. రెండు రోజుల్లో తెలంగాణ, ఏపీ, కర్ణాటకలతోపాటు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నాయి.

......పీఎన్

**ఆది శ్రీనివాస్**

ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులను గుర్తించి.. అరులైన ప్రతి నిరుపేదకు సొంతింటి కల నెరవేర్చే విధంగా కృషి చేయాలని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

**బైట్ –ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్**

**....పీటీసీ - సిరిసిల్ల**

**కరీంనగర్ బైట్**

వర్షాకాలం నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించి పంటలు సాగు చేయాలని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి తెలిపారు. ఆకాశవాణి తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడుతూ..

భాగ్యలక్ష్మి................బైట్

....పిటిసీ - కరీంనగర్

**రక్తదానం**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన ప్రాముఖ్యత, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న రెడ్ క్రాస్ బాధ్యులు వెంకటరెడ్డి మాట్లాడుతూ... రక్తదానం అనేది అత్యంత గొప్ప మానవతా సేవ అని అన్నారు.

.......మహబూబాబాద్

**కాక్రోచ్**

హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ విద్యా వ్యవస్థలోని అవకతవకలు, వరుస పరీక్షా పత్రాల లీకేజీలు జరుగుతున్నాయి అని కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సోషల్ ఆక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్ హాజరై మద్దతు పలికారు. ధర్నా చౌక్ పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు.

......హైదరాబాద్

**లోక్ అదాలత్**

ఈ నెల 20 వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు.

**...పీటీసీ - నిర్మల్ జిల్లా**

**భక్తుల రద్దీ**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ రోజు భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఉచిత ప్రవేశ దర్శనం కోసం భక్తులు దాదాపు మూడు గంటల పాటు నిరీక్షించాల్సి వస్తుండగా, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు గంటన్నర సమయం పడుతోంది.

**....పీటీసీ - యాదాద్రి**

**పూజలు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిన్న రాత్రి మహాలింగార్చనను ఆలయ వేద పండి తులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకొని

365 చిన్న ప్రమిదలను తయారు చేసి జ్యోతులను వెలిగించి ఏకాంతంగా ప్రత్యేక పూజలు చేశారు.

**...పీటీసీ - సిరిసిల్ల**

**సోలార్ లైట్లు**

ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని మండలంలో గిరిజనులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 87 సోలార్ లైట్లు అందజేయగా.. జిల్లా ఎస్పీ నితిక పంత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.

**....పీటీసీ - ఆసిఫాబాద్**

**స్కూల్స్**

జిల్లాలోని బెస్ట్ అవైలబల్ స్కూల్ లలో మిగిలిన సీట్ల కోసం షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి విక్రం తెలిపారు. ఈనెల 22వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

**....పీటీసీ - జనగామ**

**సీఎం ఆదేశాలు**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో అన్నివిధాలుగా సన్నద్ధంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు.

**....డెస్క్**

**కోమటిరెడ్డి**

భారీ వర్షాల నేపథ్యంలో ఆర్అండ్బీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు మినహాయించి సెలవు రోజుల్లో కూడా అధికారులు విధులకు హాజరు కావాలని ఒక ప్రకటనలో

పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖ అధికారులను సమన్వయం చేసుకోవాలని, హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

.......డెస్క్

**సంఖ్య**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పోస్టుల సంఖ్య పెరిగింది. ఈ మేరకు కేడర్ సంఖ్యను ఖరారు చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నాలుగు కేటగిరీలలో 12వేల 380 పోస్టులు ఉండగా.. వాటిని 12వేల 760కి పెంచినట్లు పేర్కొంది. కొత్త కేడర్ సంఖ్య అమలు దృష్ట్యా ప్రతి నెలా ఖజానాపై .42 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని వెల్లడించింది.

......డెస్క్

**నిర్ణయం**

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజీనామా చేసి.. అనంతరం ఓడిపోయిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. అర్హులైన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల అప్పీళ్లను పరిశీలించాలని ఆదేశించింది. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

......డెస్క్